# ఇండియా-చైనా సరిహద్దు విషయాలపై సంప్రదింపు మరియు సహకార కార్యక్రమ శైలి వేదిక యొక్క 5 వ సమావేశము

ఫిబ్రవరి 10, 2014

ఇండియా-చైనా సరిహద్దు విషయాలపై సంప్రదింపు మరియు సహకార కార్యక్రమ శైలి వేదిక యొక్క 5 వ సమావేశము న్యూ ఢిల్లీ లో ఫిబ్రవరి 10, 2014 న జరిగింది. విదేశీ శాఖ, రక్షణ శాఖ, గృహ శాఖ, భారత సేన మరియు ఇండో-టిబెటన్ బార్డర్ పోలీసు ప్రతినిధులతో కూడిన భారత డెలిగేషన్ కు విదేశీ శాఖ లో సంయుక్త కార్యదర్శి (ఈస్ట్ ఆసియా) ఐన శ్రీ గౌతమ్ బంబవలే నేతృత్వం వహించారు. చైనా డెలిగేషన్ కు వారి విదేశీ శాఖ లో సరిహద్దు మరియు సాగర విషయాల విభాగానికి డైరెక్టర్ జనరల్ అయిన శ్రీ ఔయాంగ్ యుజింగ్ నేతృత్వం వహించగా, విదేశీ శాఖ మరియు నేషనల్ డిఫెన్స్ నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

సూటిగా, నిర్మాణాత్మక మరియు ముందు చూపు ధోరణి లో జరిగిన ఈ చర్చల్లో ఈ మధ్య భారత-చైనా సరిహద్దుల్లో ముఖ్యముగా పశ్చిమ సెక్టార్ లో జరిగిన ఘటనలను చర్చించడము జరిగింది. సరిహద్దు రక్షణ సహకార అంగీకారం (బిడిసియే) మరియు అదనపు కాన్ఫిడెన్స్ బిల్డింగ్ మెజర్స్ అమలు, ఇంకా శాంతి మరియు ప్రశాంతత నెలకొల్పటము పై కూడా చర్చలు జరిగాయి.
సంప్రదింపు మరియు సహకార కార్యక్రమ శైలి వేదిక యొక్క 6 వ సమావేశము ఇరు పక్షాలకు అనుకూలమైన సమయములో జరుగుతుంది.

న్యూ ఢిల్లీ
ఫిబ్రవరి 10, 2014